మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :117 | గురువారం 27 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-



# అసెంబ్లీలో కేటీఆర్ vs భట్టి

- అసెంబ్లీలో 30 శాతం కమిషన్ వివాదం
- ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలన్న భట్టి
- ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని మేము అనలేమా..? : కేటీఆర్

2 లో

శాసనసభలో అధికార పక్షంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేటీఆర్‌ను ఉద్దేశించిన డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు మిగతా సభ్యులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలపై నిలదీసే హక్కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మేం సభను ప్రోవోక్ చేయాలనుకుంటే చేయొచ్చు.. 30 శాతం కమీషన్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. 20 శాతం కమీషన్ అని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారు అని కేటీఆర్ అన్నారు.



## రేవంత్ మంచోడు కాబట్టే

### మీరింకా ఇలా ఉన్నారు.. లేదంటే..: ఎమ్మెల్యే కోమటిరెడ్డి

అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా

2 లో



# బెట్టింగ్ గేమింగ్ యాప్‌లపై విచారణకు సిట్ ఏర్పాటు

ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది అంతర్జాతీయ నేరంగా మారిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ పట్ల కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీటి నిరోధానికి, నిషేధించేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. ఇలాంటి కేసుల్లో పడే శిక్షలను కూడా సవరించాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

"గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ ప్రచారం కల్పించినవారిని విచారించాం. ప్రచారం కల్పించినవారిని విచారించడంతోనే ఈ సమస్యకు పరిష్కారం లభించినట్లు కాదు. సిట్ ఏర్పాటు చేసి వీటికి అడ్డకట్ట వేయాలని నిర్ణయించాం. ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవు" అని సీఎం రేవంత్ హెచ్చరించారు.

**శాంతిభద్రతల విషయంలో ఎక్కడైనా రాజీపడ్డామా?**

"శాంతిభద్రతల విషయంలోనూ కొందరు విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో ఎంత ఉదాసీనంగా ఉందో అందరికీ తెలుసు. దిశ ఘటన, న్యాయవాద దంపతుల హత్య వంటివి గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణలు. న్యాయవాద దంపతులను నడిరోడ్డుపై చంపేస్తే ఇప్పటికీ చర్యల్లేవు. సింగరేణి కాలనీలో ఆరేళ్ల బాలిక హత్యాచార ఉదంతంలో ఆనాడు చర్యలు తీసుకోలేదు.

2 లో



## ఆ గుంటనక్కలకు గుణపాఠం చెప్తాం..

### హెచ్‌సీయూ భూ వివాదంపై రేవంత్ రెడ్డి ఫైర్

గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాలు హెచ్‌సీయూ కి చెందిన భూమి కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. అసెంబ్లీ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ భూముల వివాదం గురించి స్పందించారు. రేవంత్ మాట్లాడుతూ.. గచ్చిబౌలిలో ఉన్న భూమి గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని, ఆ భూమిని ఏం చేయొద్దని చెబుతున్నారని తెలిపారు.

2 లో



2 లో

## కాళేశ్వరం, మేడిగడ్డ డిజైన్‌లోనే లోపాలు: ఉత్తమ్

మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ రిపోర్ట్ వచ్చిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. మరో వారం రోజుల్లో ఎన్డీఎస్ ఏ రిపోర్ట్ వస్తుందన్నారు.

బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. డీపీఆర్‌లో షీట్ ఫైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ వాడారని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ కూలడం సమస్య కాదు.. మేడిగడ్డ డిజైన్ లోనే లోపం ఉందన్నారు. డ్యామ్ మొత్తం కొట్టుకుపోయే ప్రమాదం ఉందని చెప్పారు

# ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పు చెప్పారు

### మంత్రి పొంగులేటి



తెలంగాణ అసెంబ్లీలో భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు పొంగులేటి.

2 లో

## కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి: భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్



2 లో

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేటిమాట

"లక్ష్యం ఉంచుకోండి, దానిని సాధించేవరకు ఆలోచించండి, కలలు కండి, ప్రయత్నించండి, విజయాన్ని అందుకోండి!"



స్వామి వివేకానంద

# సుప్రీంకోర్టును అవమానించేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..

### అసెంబ్లీలో హరీశ్‌రావు ధ్వజం



సుప్రీంకోర్టును అవమానించేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టులో విచారణ నడుస్తున్న సమయంలో, రేవంత్ రెడ్డి ఉపఎన్నికలు రావు అని చెప్పడం కరెక్ట్ కాదు అది న్యాయస్థానానికి అవమానం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పేర్కొన్నారు.

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఉప ఎన్నికలు రావు.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భయపడకండి అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందిస్తూ.. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తారు.

2 లో

# ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో.. మాటల్లో కాదు చేతల్లో చూపించాం

### : మంత్రి శ్రీధర్ బాబు

శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు.




2 లో

KR TV మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...



## బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై విచారణకు సిట్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

మహిళలపై దాడుల విషయంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. జూబ్లీహిల్స్ పబ్ కేసులో భారాస నాయకుడి కుమారుడే ఉన్నా పట్టించుకోలేదు. ఒక మంత్రి కుమారుడి ప్రమేయం ఉందని అప్పట్లో వార్తలొచ్చాయి. శాంతిభద్రతల విషయంలో దుష్ప్రచారం చేయడం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులను అడ్డుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం కుప్పకూలిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం దివాలా తీస్తే భారాస నేతలు సంతోషపడతారా? అధికార కాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారమైనా చేస్తారా? ఈ 15 నెలల పాలనలో శాంతిభద్రతల విషయంలో ఎక్కడైనా రాజీపడ్డామా?" అని సీఎం ప్రశ్నించారు.

ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది

"ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారు? గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరు? ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది.

నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను" అని సీఎం పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టును అవమానించేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.. అసెంబ్లీలో హరీశ్‌రావు ధ్వజం

మొదటి పేజీ తరువాయి

హరీశ్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ హౌజ్‌కు ఇమ్యూనిటీ ఉంది.. ఈ హౌజ్‌లో కోర్టుల గురించి కూడా ఏదైనా మాట్లాడొచ్చు అని ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ పది మంది ఎమ్మెల్యేలు డిస్క్వాలిఫై కారు. అది గతంలో కాలేదు. ఇప్పుడు కూడా కాదు అని సీఎం అంటే.. నేను వెంటనే సుప్రీంకోర్టులో ఉన్న మ్యాటర్‌ని మీరు ఎట్ల మాట్లాడుతారని ప్రశ్నిస్తే.. మాకు ఇమ్యూనిటీ ఉంది.. ఈ సభలో ఏదైనా మాట్లాడొచ్చు అని అన్నారు. అయితే ఈ సందర్భంగా చెబుతున్నాం.. జడ్జి గారి రిమూవల్ గురించి తప్ప సుప్రీంకోర్టు, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నటువంటి విషయాన్ని సభలో మాట్లాడకూడదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇవాళ ముఖ్యమంత్రి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును అవమానించేలా మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.ఇక సభలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదంటూ.. స్పీకర్ పోడియం వద్ద బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

### పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌కు డౌట్.. హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు.

సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదు అని కౌల్ అండ్ శకధర్ పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు..

పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య..

బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైంది. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. డీజీపీ అధికారికంగా విడుదల చేసిన లెక్క ప్రకారం గత సంవత్సరం కంటే 23 శాతం క్రైమ్ రేట్ పెరిగిందని చెప్పారు. 15 నెలల పాలనలో 9 కమ్యూనల్ రైట్స్ అయ్యాయి. ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడు. ఈ విషయాన్ని డీజీపీ ప్రకటించారు. నిన్న ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు.

రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా?

అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకు? రూ. 5000 కోట్లు ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? రాష్ట్ర ప్రయోజనాల విషయం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఉంది కాబట్టే తెలంగాణను నంబర్ 1 గా నిలిపాము. స్టేట్ ఓన్ టాక్స్ రెవెన్యూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ నెంబర్ వన్. అదే విషయాన్ని రేవంత్ రెడ్డి ఈరోజు చెప్పాడు అని హరీశ్‌రావు తెలిపారు.

ఏసీడీపీ నిధులు ఇవ్వండి..

జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండి. ఆర్థిక మాంద్యం వల్ల రూ. 70 వేల కోట్లు గండి పడిందని సీఎం చెప్పాడు కానీ, ఈరోజు మాట మార్చి 95 శాతం రియలిస్టిక్ బడ్జెట్ అంటున్నాడు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు..

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కొట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చింది. గ్రోక్‌లో బెస్ట్ సిఎం ఎవరు అని అడిగితే కేసీఆర్ అని చెపుతున్నది అని హరీశ్‌రావు తెలిపారు.

## ఆ గుంటనక్కలకు గుణపాఠం చెప్తాం.. హెచ్‌సీయూ భూ వివాదంపై రేవంత్ రెడ్డి ఫైర్

మొదటి పేజీ తరువాయి

దాదాపు 25 సంవత్సరాల క్రితం బిల్లీరావు అనే ప్రైవేట్ వ్యక్తికి, ఆయన సంస్థకు ప్రభుత్వం ఆ భూమి కేటాయించిందని, అప్పటి నుండి హెచ్‌సీయూ వద్ద ఆ భూమి లేదని చెప్పారు. అనంతరం 2006లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూ కేటాయింపును రద్దు చేసిందని, అప్పటి నుంచి ఆ భూమి వ్యవహారం కోర్టులలో ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఆ భూమిని తీసుకోవడానికి ప్రయత్నించలేదని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టుకు వెళ్లి కేసు గెలిచి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ప్రస్తుతం ఆ భూమిని రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నామని, టీజీఐఐసీ కి కేటాయించడమే గాక ఐటీ కంపెనీలు, ఇండస్ట్రీలు వచ్చేందుకు లేఅవుట్ లు వేయాలని సూచించడం జరిగిందన్నారు.

అభివృద్ధి కోసం కేటాయించిన భూమిలో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్లు, ఆ ఫారెస్ట్ లో జీవరాశులు ఉన్నట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ పులులు, సింహాలు లేవని, కొన్ని గుంటనక్కలు ఆ భూమి చుట్టూ చేరి ఇలా వ్యవహరిస్తున్నాయని, గుంటనక్కలకు గుణపాఠం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భూమి వందశాతం అభివృద్ధి జరుగుతున్న ఏరియాలో ఉందని, అందుకే అభివృద్ధి కోసమే ఉపయోగిస్తున్నామని తెలిపారు. అంతేగాక ఆ భూమిని పెట్టుబడుల కోసం కేటాయించామని, అంతర్జాతీయ సంస్థల ద్వారా పెట్టుబడులను ఆకర్షించేందుకు కేటాయిస్తే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పు చెప్పారు : మంత్రి పొంగులేటి

తెలంగాణ అసెంబ్లీలో భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు పొంగులేటి.

భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ సవాల్ విసిరారు పొంగులేటి. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. వీఆర్ఏ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తామని.. వీఆర్ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ నేతలు కట్టు కథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి.

## కాళేశ్వరం, మేడిగడ్డ డిజైన్‌లోనే లోపాలు: ఉత్తమ్

మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ రిపోర్ట్ వచ్చిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. మరో వారం రోజుల్లో ఎన్డీఎస్ ఏ రిపోర్ట్ వస్తుందన్నారు.

బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ కూలడం సమస్య కాదు.. మేడిగడ్డ డిజైన్ లోనే లోపం ఉందన్నారు. డ్యామ్ మొత్తం కొట్టుకుపోయే ప్రమాదం ఉందని చెప్పారు

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు మంత్రి ఉత్తమ్. ఉమ్మడి ఏపీ కంటే బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. 811టీఎంసీలకు 512 టీఎంసీలు ఆంధ్రాకు రాసిచ్చారని విమర్శించారు. తాము వచ్చాకు కృష్ణాబోర్డులో సమస్యను లేవనెత్తామన్నారు ఉత్తమ్.

ఎస్ఎల్ బీసీ ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు ఉత్తమ్. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వామ్యంచేసి సహాయక చర్యలు కొనసాగిస్తామన్నారు.తమ్మడి హట్టి దగ్గర ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## రేవంత్ మంచోడు కాబట్టే మీరింకా ఇలా ఉన్నారు.. లేదంటే.. : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్?లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని హాట్ కామెంట్స్ చేశారు.

కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.

పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు.

గతంలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేందుకు బీఆర్ఎస్ అవకాశమే ఇవ్వలేదని.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్?పై ఎదురు దాడి చేస్త్తురని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్లలో ఇష్టానుసారంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి.. రాష్ట్రంలో ప్రతిపక్షమే లేకుండా చేశాడు.. అలాంటిది పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారని దుయ్యబట్టారు. పార్టీ ఫిరాయింపుల గురించి బీఆర్ఎస్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు

## అసెంబ్లీలో కేటీఆర్ VS భట్టి

శాసనసభలో అధికార పక్షంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేటీఆర్‌ను ఉద్దేశించిన డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు మిగతా సభ్యులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలపై నిలదీసే హక్కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మేం సభను ప్రోవోక్ చేయాలనుకుంటే చేయొచ్చు.. 30 శాతం కమీషన్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. 20 శాతం కమీషన్ అని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారు అని కేటీఆర్ అన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు.

అనంతరం కేటీఆర్‌కు మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2009 నుంచి కలిసి పనిచేస్తున్నాం. ఆయన డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు నేను తొలిసారి ఎమ్మెల్యేగా వచ్చాను. ఆయనతో మాకు ఫ్రెండ్‌షిప్ ఉంది. గత 16 ఏండ్ల నుంచి ఆయనతో కలిసి పని చేస్తున్నాం. భట్టి గారంటే గౌరవం ఉంది. పెద్దన్నలాగా గౌరవిస్తాం. ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. దాని మీద చర్య తీసుకోండి అని రెవెన్యూ మినిస్టర్‌ను కోరాను. 20 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేశారు. దాని మీద చర్య తీసుకోమని అడిగాను. రేవంత్ రెడ్డి రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్న మాటలు మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో.. మాటల్లో కాదు చేతల్లో చూపించాం: మంత్రి శ్రీధర్ బాబు

శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు.

ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు.

మంథనిలో అడ్వకేట్ల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు.ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్? ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్?కు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇతర మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.

## కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి: భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

"కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలి" అని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్ టెన్త్, ఐటీఐ ఉంటే చాలు..రైల్వేలో 9970 ఉద్యోగాలు..




నిరుద్యోగులకు గుడ్ న్యూస్..ఇండియన్ రైల్వేలో పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలను ప్రకటించింది రైల్వే శాఖ. దేశవ్యాప్తంగా వివిధ జోన్లలో మొత్తం 9వేల 970 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. 10 తరగతి ఉత్తీర్ణతలో పాటు ఐటిఐ లేదా ఇంజినీరింగ్ డిప్లమాలేదా డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులు. ఏప్రిల్ 10నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చు.ఎంపిక ప్రక్రియలో CBT, CBAT, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఉంటాయి. ఆసక్తి గల అభ్యర్థులు మే 9, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి.

దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులకు మొత్తం 9,970 ఖాళీలు ఉన్నాయి. వీటిలో తూర్పు కోస్ట్ రైల్వే, తూర్పు రైల్వే , సౌత్ ఈస్టర్న్ రైల్వేలలో ఎక్కువ పోస్టులు కేటాయించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ అయిన సికింద్రాబాద్ కు 989 పోస్టులు కేటాయించారు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు 10వ తరగతి పాసై సంబంధిత ట్రేడ్‌లో ITI ఉండాలి లేదా సంబంధిత రంగంలో ఇంజనీరింగ్‌లో డిప్లొమా/డిగ్రీని కలిగి ఉండాలి. వయోపరిమితి విషయానికి వస్తే దరఖాస్తుదారులు జూలై 1, 2025 నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలి. రిజర్వ్ కేటగిరీలకు మినహాయింపు ఉంటుంది.

## తండ్రి మందలించాడనే మనస్తాపంతో
# యువకుడు ఆత్మహత్య



మోత్కూర్ 26మార్చ్( క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. ఇంట్లో పెద్దలు తిట్టారని మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు, దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ప్రజ్వల్ (20), తండ్రి సిల్వరాజు, మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి అతడిని భువనగిరి ఆసుపత్రికి తరలించారు. అయితే, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ప్రాణాలు కోల్పోయాడు. ప్రజ్వల్ గ్రామంలో మొబైల్ రిపేర్ పనులు చేసుకుంటూ తండ్రికి చేదోడువాదోడుగా ఉండేవాడు. అయితే, ఇంట్లో తండ్రి మందలించడంతో మనోవేదనకు గురై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో దత్తప్పగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. తన కుమారుడి మృతిపై మాకు ఎలాంటి అనుమానాలు లేవని తల్లిదండ్రుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నమని ఎస్సై డి నాగరాజు విలేకరులకు తెలిపారు.

# బిళ్ళపాటి గోవర్ధన్ రెడ్డికి "ప్రకృతిరత్న-2025" పురస్కారం



మోత్కూర్ 26మార్చ్( క్రాంతి న్యూస్)మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతు బిళ్ళపాటి గోవర్ధన్ రెడ్డి రాష్ట్రస్థాయి "ప్రకృతిరత్న-2025" ఉగాది పురస్కారం అందుకున్నారు. గో ఆధారిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయన చేస్తున్న సేవలను గుర్తించి, ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో జరిగిన వ్యవసాయ సదస్సులో విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ ప్రాధికార సంస్థ చైర్మన్ శావల దేవదత్, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత వై. వెంకటేశ్వరరావు గోవర్ధన్ రెడ్డికి ఈ పురస్కారాన్ని అందజేశారు.గోవర్ధన్ రెడ్డి ఆవు మూత్రం, పేడ, మరియు ప్రకృతిలో లభించే వనరులను ఉపయోగించి సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నాడు. ఆయన కృషి కారణంగా రైతుల్లో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన పెరిగింది. ఈ సేవలకు గుర్తింపుగా "ప్రకృతిరత్న-2025" పురస్కారాన్ని అందుకోవడం తనకు గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు.

# ట్రాఫిక్ పోలీసులకు ప్రశంసలు

### ఫ్లాస్కులను పంపిణీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS.



మహబూబాబాద్ టౌన్,26 మార్చి(క్రాంతిన్యూస్ ): జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్, ఐపీఎస్ గారు ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఫ్లాస్కులను పంపిణీ చేసి, వారి అంకితభావాన్ని ప్రశంసించారు.ప్రత్యేకముగా శాలువాతో సన్మానించారు.

అండర్ బ్రిడ్జి మూసివేయబడిన సమయంలో రైల్వే గేట్ సమీపంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలందించిన పోలీసు సిబ్బంది అద్భుతమైన విధి నిర్వహణను ప్రదర్శించారు. వారి సేవలను గుర్తించి, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ గారు వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారు. వారి సేవలు అభినందనీయమైనవి" ఈ ఎండాకాలం లో సూర్యుడి తాపాన్ని ఎదురుకుంటూ విధులు నిర్వహించడం చాలా కష్టం అని అన్నారు. నీరు ఎక్కువగా తాగుతూ వీలైనంత వరకు నీడలో ఉంటూ సందర్భనికి తగ్గట్టు విధులు నిర్వహించాలని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి సీఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్రావు, పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### కొండాయి వైద్యాధికారి ప్రణీత్ కుమార్



ములుగు జిల్లా ప్రతినిధి,26 మార్చి(క్రాంతిన్యూస్ ): మల్యాల ఏ యూపీఎస్ ఆశ్రమ పాఠశాల లో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్యం గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి హెచ్ ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ వేసవిలో అప్రమత్తంగా ఉండాలని,ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. పాఠశాల లో ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది.వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని చెప్పడం జరిగింది.ఎండలో బయట తిరగకూడదు అని తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శేషయ్య,టీచర్ వేణుగోపాల్ఏఎన్ఎం సమ్మక్క, నాగమణి,ఆశలు భాగ్య,సునీత పాల్గొన్నారు.

# పాపయ్య మృతి

### ప్రింటింగ్ ప్రెస్ లోకానికి తీరని లోటు

మోత్కూర్ 26మార్చ్ (క్రాంతి న్యూస్): మోత్కూరులో లక్ష్మీ నరసింహా ప్రింటింగ్ ప్రెస్ ద్వారా గత నలభై ఏళ్లుగా ఆహ్వాన పత్రికల ప్రచురణలో నిస్వార్థంగా సేవలందించిన నారబోయిన పాపయ్య ముదిరాజ్ మృతి ప్రింటింగ్ ప్రెస్ రంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు. బుధవారం జీఎంఆర్ ఫ్యాంక్షన్ హాల్లో నిర్వహించిన పాపయ్య దశదిన కార్యక్రమం లో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్య గిరి తదితరులు పాల్గొని, పాపయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టారీ అంజయ్య, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బుర్ర యాదయ్య, కనుకు రాజు, పోచం కన్నయ్య, బద్ది పడిగ సంతోష్, కనుకు మత్స్య గిరి, వెంకన్న, రాములు తదితరులు పాల్గొని పాపయ్యకు నివాళులర్పించారు. పాపయ్య సేవలు చిరస్మరణీయమైనవని, ప్రింటింగ్ రంగంలో ఆయన స్థానం ఎప్పటికీ భర్తీ చేయలేనిదని కుటుంబసభ్యులు, మిత్రులు గుర్తు చేసుకున్నారు



### గంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ దంపతులు.

ములుగు జిల్లా ప్రతినిధి ,26 మార్చి(క్రాంతిన్యూస్):ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురి అయిన ఏకశిల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుడిని మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ దంపతులు బుధవారం పరామర్శించడం జరిగింది.మల్లంపల్లి మండలం చెంద్రు తండా గ్రామానికి చెందిన బానోత్ ఈర్య కుమారుడు బానోత్ యాకుబ్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ జీవనం కొనసాగించేవారు. రోజువారి పనిలో భాగంగా మంగళవారం చంద్రు తండాలో కరెంటు పని చేస్తూ



ఉండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురి కాగా చికిత్స నిమిత్తం హనుమకొండ

# బొల్లికుంట వాగ్దేవి క్యాంపస్‌లో ఇ - సమ్మిట్ 6.0

వరంగల్,26 మార్చి(క్రాంతిన్యూస్ ):వరంగల్ విద్య ఆవిష్కరణలకు కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. వ్యవస్థాపకతను ప్రేరేపించడం, ప్రాంతీయ వృద్ధిని ప్రోత్సహించడం స్థానిక ప్రతిభకు మద్దతు ఇవ్వడం కోసం ఈరోజు మార్చి 26, 2025న విశ్వంభర ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ఇ - సమ్మిట్ 6.0 ఘనంగా నిర్వహించారు. ఈ-సమ్మిట్ లక్ష్యం. బలమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, ఆవిష్కరణలను పెంపొందించడం ఔత్సాహిక వ్యవస్థాపకుల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం వాస్తవ ప్రపంచ వ్యవస్థాపక సవాళ్లు పరిష్కారాలను పరిష్కరించడం. పరిశ్రమ నిపుణులు, పెట్టుబడిదారులుమార్గదర్శకులతో నెట్‌వర్కింగ్. వర్క్‌షాప్‌లు, నిధుల అవకాశాలు పెంపొందించటం కోసమని ఈ కార్యక్రమాన్ని SumVN సంస్థ వాగ్దేవి ఇంక్యుబేషన్ బిజినెస్ యాక్సిలరేటర్ (VIBA) నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం యొక్క డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్ పర్సన్ Dr. శ్రీ రామనాన్ రామనాథన్ ముఖ్య అథితి పాల్గొని ప్రసంగిస్తూ,

గ్రామాలలో, పట్టణాలలో నూతన సాంకేతికతతో పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలన్నారు. గ్రామీణ యువత, మహిళలను పరిశ్రమవ్యాపారవేత్తలుగా, స్వయం సంస్థ వ్యవస్థాపకులుగా మార్చుటకు భారత ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు కల్పిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఐటి హైదరాబాద్ వ్యవస్తాపక డైరెక్టర్ డా. యూ. బీ. దేశాయ్ యువత ఆరిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత పరిశోధనలు, నూతన సాంకేతోక ఆవిష్కరణలు చేయాలన్నారు. చేయాలన్నారు. విద్యార్థుల ప్రాజెక్ట్ వర్క్ పరిశోధన వైపు ఉపయోగపడి ఈ దేశాన్ని ముందుకు నడిపించాలన్నారు.



# మాదక ద్రవ్యలు నిరోధించడంలో గ్రామ ప్రజలు అందరూ సహకరించాలి

### ములుగు సీఐ వి .శంకర్, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు



ములుగు జిల్లా ప్రతినిధి,26 మార్చి(క్రాంతిన్యూస్):మాదక ద్రవ్యలు నిరోధించడంలో గ్రామ ప్రజలు అందరూ సహకరించాలి అని ములుగు సీఐ వి.శంకర్, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ములుగు మండలం లోని బందారుపల్లి, జాకారం గ్రామముల లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందనిఇట్టి కార్యక్రమము లో బందారుపల్లి, జాకారం గ్రామములలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ కమిటీ,విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ క్లబ్,రోడ్ సేఫ్టీ క్లబ్ లలో ఉన్న సభ్యుల అందర్నీ , ఇతర గ్రామస్థుల అందరికి ఈ కమిటీ ల ఉద్దేశం వీటి ద్వారా వారు నిర్వర్తించవలసిన బాధ్యత ను వారు వివరించారు. ఇట్టి మంచి కార్యక్రమములలో భాగస్వాములు కావాల్సిందిగా గ్రామస్తులను కోరారు. మాదక ద్రవ్యలు నిరోధించడంలో గ్రామ ప్రజలు అందరూ సహకరించాలి అని గ్రామం లో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ కమిటీ, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ క్లబ్, రోడ్డు సేఫ్టీ కమిటీ గ్రామాలలోని ప్రజలను సభ్యులుగా చేరస్తూ వేయడం జరిగింది అని అదే విధంగా పోక్సో ఆక్ట్ ఎస్సీ ఎస్టీ ఆక్ట్ చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది అని,అదే విధంగా సీసీ కెమెరాల ఆవశ్యకత ని వివరించి వారి గ్రామములో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి అందరూ ముందుకు రావాల్సిందిగా వారు కోరారు.





# రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ..

## మంత్రి కీలక ప్రకటన




పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుభవార్త వినిపించారు. గతేడాది జులైలో తూర్పుగోదావరి జిల్లాలో ఎర్రకాలువ ముంపుతో భారీగా పంట నష్టం సంభవించిన సంగతి తెలిసిందే. అయితే ఎర్రకాలువ ముంపు కారణంగా నష్టపోయిన రైతులకు త్వరలోనే పెట్టుబడి రాయితీ అందించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. త్వరలోనే రైతుల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీని జమ చేస్తామని కందుల దుర్గేష్ తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండురోజుల పాటు జిల్లా కలెక్టర్ల సదస్సు జరిగిన సంగతి తెలిసిందే. ఈ సదస్సులో ఎర్రకాలువ అంశం చర్చకు రాగా.. వెంటనే నిధులు విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ నేపథ్యంలో త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తామని తెలిపారు.

మరోవైపు గతేడాది జులైలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తూర్పుగోదావరి జిల్లాలోని ఎర్రకాలువ ఉప్పొంగింది. దీంతో గోదావరి జిల్లాలలోని 20 నియోజకవర్గాల్లో నష్టం వాటిల్లింది. ఎర్రకాలువ వరద ఉధృతి కారణంగా పొలాల్లోని పంట నష్టపోవడమే కాకుండా గ్రామాల్లోకి నీరు చేరి ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు తోడు కాలువలో పూడిక తీయకపోవడం, స్లూయిస్ మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. భారీ వర్షాలకు కాలువకు గండ్లు పడ్డాయి. కాలువలు, వాగులు పొంగిపొర్లటంతో వేలాది ఎకరాల్లో వరి, ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి. తాత్కాలిక రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. దీంతో రైతులకు భారీ నష్టం మిగిలింది.

ఈ నేపథ్యంలో అప్పట్లో మంత్రుల బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. ఎర్రకాలువ ఉద్ధృతితో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చింది. మంత్రి కందుల దుర్గేష్‌తో పాటుగా హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వంటి నేతలు రైతులను పరామర్శించారు. తాజాగా జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఎర్రకాలువ అంశం తెరపైకి వచ్చింది. ఈ సందర్భంగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిసింది. దీంతో వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# తలసరి ఆదాయంలో పచ్చని కోనసీమ కంటే.. కరవు ప్రాంతమైన అనంతపురమే

## ముందు.. అదెలాగంటే?

ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి వ్యూహాత్మక రంగాలపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లా, పచ్చని కోనసీమ జిల్లాను తలదన్నేలా అధిక తలసరి ఆదాయం సాధించిందని ఆయన తెలిపారు. జిల్లాల కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు ఈ విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో జిల్లాల వారీగా ఆర్థికాభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. ఒక రంగంపై ప్రత్యేక దృష్టి పెడితే ఆర్థికంగా ఎంత అభివృద్ధి సాధించవచ్చునేదీ అనంతపురం జిల్లా నిరూపించిందని అన్నారు. ఒకప్పుడు కరువుతో వెనుకబడిన జిల్లాగా ఉన్న అనంతపురం, ఉద్యానవన రంగంపై దృష్టి పెట్టడం వల్ల ఇప్పుడు కోనసీమ కంటే ఎక్కువ తలసరి ఆదాయం పొందుతోందని చంద్రబాబు వివరించారు.

2022-23 సంవత్సరంలో శ్రీ సత్యసాయి జిల్లా తలసరి ఆదాయం రూ. 2,19,234 గా ఉండగా, అనంతపురం జిల్లాలో రూ. 2,33,521 గా ఉందన్నారు. కోనసీమ జిల్లాలో రూ. 1,93,763 గా నమోదైందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. "సాధారణంగా అనంతపురం కరవు ప్రాంతం. వెనుకబడిన జిల్లాగా పరిగణిస్తారు. కోనసీమ జిల్లాలో ఎక్కువ తలసరి ఆదాయం ఉంటుందని భావిస్తారు. కానీ, ఉద్యానవన రంగంలో గణనీయమైన వృద్ధి అనంతపురాన్ని ముందుకు నడిపించింది" అని చంద్రబాబు అన్నారు.

అభివృద్ధి చెందిన జిల్లాలు అనుసరించే ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలు అనుసరించాలని చంద్రబాబు నాయుడు సూచించారు. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో విజయవంతమైన వ్యూహాలను.. వెనుకబడిన జిల్లాలలో అమలు చేయడంపై దృష్టి పెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన స్థూల విలువ ఆధారిత అంచనాలలో మార్పులను కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా తయారీ, వ్యవసాయం, సేవల రంగాల కంటే పశుసంవర్ధన, ఉద్యానవన రంగాలు రాష్ట్ర స్థూల విలువఆధారిత అంచనాలకు ఎక్కువగా దోహదం చేస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అధిక వృద్ధి ఉన్న ఈ రంగాలపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ముఖ్యంగా పశుసంవర్ధన రంగం ఎక్కువ ఆదాయాన్ని సృష్టించడమే కాకుండా విస్తృతమైన ఉపాధి అవకాశాలను కూడా అందిస్తుందని చంద్రబాబు అన్నారు.

రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధిని పరుగులు పెట్టించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జిల్లాల కలెక్టర్లు కూడా చిత్తశుద్ధితో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు.



# సినిమా వేడుకలో డేవిడ్ వార్నర్

## అంత మాట అన్నాడా.. అసలు మ్యాటర్ ఇదీ!




ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. ఐపీఎల్‌లో అతడు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఆడటం (గతంలో) కూడా అందుక్కారణం కావొచ్చు. ఎస్సార్‌హెచ్‌కు ఆడటమే కాదు.. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా జట్టుకు అద్భుత విజయాలు కూడా అందించాడు. తెలుగువారి అభిమానం చూరగొన్న వార్నర్.. తరచూ తెలుగు పాటలకు స్టెప్పులేడయం ద్వారానూ ఫ్యాన్స్ సంఖ్యను పెంచుకున్నాడు. ఇక తాజాగా 'రాబిన్‌హుడ్' సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లోనూ ఎంట్రీ ఇచ్చాడు. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో నిర్మించిన రాబిన్‌హుడ్ చిత్రంలో వార్నర్ ఒక ప్రత్యేక పాత్రలో నటించాడు. ఇదిలా ఉంటే, రాబిన్‌హుబ్ ప్రీ రిలీజ్ వేడుకలో వార్నర్ ప్రసంగానికి సంబంధించి ఒక వీడియో వైరల్ (ఇక్కడ, ఇక్కడ, ఇక్కడ %డ% ఇక్కడ) అవుతోంది. వార్నర్‌ను తెలుగులో మాట్లాడమని కోరగా.. 'ఆ మనిషి కార్పొరేటర్‌కి ఎక్కువ, ఎమ్మెల్యేకి తక్కువ' అని అన్నట్లుగా ఈ వీడియోను షేర్ చేస్తున్నారు. అయితే, సజగ్ బృందం పరిశీలనలో వార్నర్ ఆ వ్యాఖ్యలు చేయలేదని తేలింది. ఇంతకీ ఏమన్నాడు..?

### క్లెయిమ్ ఏంటి?

ఆ మనిషి కార్పొరేటర్‌కి ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ అని డేవిడ్ వార్నర్ అన్నాడు – ఎక్స్ (ట్విట్టర్)లో శ్రీకాంత్ బిశ్రీ అనే పేరుతో ఉన్న ఖాతా నుంచి ఒక వీడియోను పోస్టు చేస్తూ.. 'తెలుగులో ఏదైనా మాట్లాడండి సార్..' అని వార్నర్‌ను డైరెక్టర్ వెంకీ కుడుముల కోరగా.. ఈ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు.

ట్విట్టర్‌తో పాటు ఫేస్‌బుక్‌లో, ఇన్‌స్టాగ్రామ్‌లో పలువురు యూజర్లు ఈ వీడియోను షేర్ చేస్తూ.. ఇదే రకమైన వ్యాఖ్యలు పోస్టు చేశారు.

### వాస్తవం ఏంటి?

వైరల్ అవుతున్న వార్నర్ వీడియోలో వాస్తవం ఏంటో తెలుసుకునేందుకు మేం (సజగ్ బృందం) యూట్యూబ్‌లో తగిన కీవర్డ్స్‌తో 'రాబిన్‌హుడ్ ప్రి రిలీజ్ ఈవెంట్‌లో డేవిడ్ వార్నర్ ప్రసంగం' గురించి సెర్చ్ చేశాం. అప్పుడు మైత్రి మూవీ మేకర్స్ యూట్యూబ్ హ్యాండిల్‌లో మార్చి 23న అప్‌లోడ్ చేసిన ఒక వీడియో లింకు లభించింది.

నమస్కారం అంటూ ప్రసంగం ప్రారంభించిన డేవిడ్ వార్నర్.. ఈ వేడుకలో కేవలం 1.50 నిమిషాల పాటు (ఇంగ్లిష్‌లో) మాట్లాడాడు. స్పీచ్ ముగిసిన తర్వాత దర్శకుడు వెంకీ కుడుముల ఆయన్ని తెలుగులో ఏదైనా చెప్పమని కోరారు. దీంతో వచ్చీ రానీ తెలుగులో వార్నర్ 'నినా నను ప్రేమిస్తునేను' అన్నాడు.

వార్నర్ వీడియోను డిజిటల్‌గా ఎడిట్ చేసి, సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించేవిధంగా షేర్ చేస్తున్నారు.

### ఇంతకీ ఆ వైరల్ డైలాగ్ నేపథ్యం ఏంటి?

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా అంశంపై అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదన్నారు. పోలైన ఓట్ల శాతంతో ఆ హోదా దక్కాలంటే, జర్మనీకి వెళ్లాలని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పందిస్తూ.. 'ఆ మనిషి కార్పొరేటర్‌కి ఎక్కువ, ఎమ్మెల్యేకి తక్కువ' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ప్రస్తుతం డేవిడ్ వార్నర్ ప్రసంగం వీడియోను డిజిటల్‌గా ఎడిట్ చేసి, వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను జోడించి.. తప్పుదోవ పట్టించేవిధంగా షేర్ చేస్తున్నట్లు మా పరిశీలనలో తేలింది.

ఇదిలా ఉండగా.. ఇదే వేడుకలో డేవిడ్ వార్నర్‌పై నటుడు రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు, డేవిడ్ వార్నర్ – కేతిక శర్మకు సంబంధించిన మరో వీడియో కూడా వైరల్ అవుతున్నాయి.

### ముగింపు:

'ఆ మనిషి కార్పొరేటర్‌కి ఎక్కువ, ఎమ్మెల్యేకి తక్కువ' అని డేవిడ్ వార్నర్ వ్యాఖ్యలు చేసినట్లుగా వైరల్ అవుతున్న వీడియో నకిలీది. రాబిన్‌హుడ్ సినిమా ప్రి రిలీజ్ వేడుకలో వార్నర్ ప్రసంగం వీడియోను డిజిటల్‌గా ఎడిట్ చేసి, వైఎస్ జగన్ వ్యాఖ్యలను జోడించి.. పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేసినట్లు తప్పుదోవ పట్టించేవిధంగా సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు

# ఏపీలో వారందరికీ గుడ్ న్యూస్..

## ఉచిత కరెంట్.. ఉత్తర్వులు వచ్చేశాయ్..

రాష్ట్రంలోని చేనేతలు, పవర్ లూమ్స్ యజమానులకు శుభవార్త. ఉచిత కరెంట్‌పై ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల జరిగిన ఏపీ మంత్రిమండలి సమావేశంలో చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకూ ప్రతి నెలా ఉచిత కరెంట్ ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. చేనేత రంగానికి ఊతం అందించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచిత విద్యుత్ అమలుకు నిర్ణయం తీసుకుంది. ఆ ప్రకారం చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ అందించనున్నారు. దీనికి సంబంధించిన అప్రూవల్ ఆర్డర్స్ తాజాగా విడుదల అయ్యాయి.

మరోవైపు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రాష్ట్రంలోని 93 వేల చేనేత కార్మికుల ఇళ్లకు, 10,534 పవర్ లూమ్స్‌కు ఉచితంగా విద్యుత్ అందించనున్నారు. ఆ మేరకు జిల్లాల వారీగా లబ్ధిదారులను గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు. మరోవైపు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై చేనేతల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది చేనేత కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని చేనేత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎస్సీ, ఎస్టీలకు కూడా ఏపీ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే.

అయితే ఉచిత విద్యుత్ బదులుగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సౌర విద్యుత్ అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 20.10 లక్షల విద్యుత్ కనెక్షన్లకు ఉచితంగా సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేయనుంది. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెందిన వారి ఇళ్లపై సౌర విద్యుత్ ప్లేట్లు అమర్చుతారు. ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తారు. వాటి నుంచి 200 యూనిట్ల సోలార్ విద్యుత్‌ను ఆయా కుటుంబాలకు ఉచితంగా అందజేస్తారు.

మరోవైపు ఈ సౌర పలకల ఏర్పాటు కోసం కావాల్సిన మొత్తాన్ని లబ్ధిదారులపై ఎలాంటి భారం పడకుండా.. ప్రభుత్వమే చెల్లిస్తుంది. అలాగే ఇంటిపై సోలార్ ప్యానెళు ఏర్పాటు చేసుకున్నందుకు లబ్ధిదారులకు లీజు రూపంలో ప్రతి నెలా కొంత చొప్పున చెల్లిస్తారు. దీనిపై ఇప్పటికే కసరత్తు జరుగుతోంది.



# రేపటి నుంచి శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు..

## ముస్తాబైన మల్లన్న క్షేత్రం..

శ్రీశైలం : ఉగాది మహోత్సవాలకు శ్రీశైల క్షేత్రం ముస్తాబైంది. ఈ నెల 27 నుంచి 31 వరకు ఐదురోజుల పాటు ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాల్లో జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివార్లకు విశేషార్చనలు నిర్వహించనున్నారు. మహాశక్తి స్వరూపిణి అయిన భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు వాహనసేవలు జరుగనున్నాయి. ఉత్సవాల్లో తొలిరోజైన గురువారం భ్రమరాంబ అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో భక్తులను అనుగ్రహిస్తారు. సాయంత్రం భృంగి వాహనంపై ఆదిదంపతులు విహరించనున్నారు.

28న అమ్మవారు మహాదుర్గ అలంకారణలో దర్శనం ఇవ్వనుండగా.. కైలాస వాహన సేవ జరుగనున్నది. 29న అమ్మవారు చదువుల తల్లి సరస్వతీదేవిగా కనిపించనున్నది. అదే రోజున ప్రభోత్సవం, నందివాహన సేవతో పాటు వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశాలు జరుగనున్నాయి. ఉగాది పర్వదినమైన 30వ తేదీ రోజున భ్రమరాంబాదేవి రాజరాజేశ్వరిగా అనుగ్రహించనున్నది. ఆలయంలో ఉదయం విశ్వాసునామ సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం ఉంటుంది. అదే రోజున సాయంత్రం సమయంలో రథోత్సవం జరుగుతుంది. 30న అమ్మవారు భ్రమరాంబాదేవి నిజ ప్రదర్శనం ఉండనుండగా.. పూర్ణాహుతి, అశ్వవాహన సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.




# పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసు.. సీసీ ఫుటేజీ సేకరించామన్న ఎస్పీ, ఏం చెప్పారంటే?

హైదరాబాద్‌లోని తిరుమలగిరి ప్రాంతానికి చెందిన క్రీస్తు బోధకుడు పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ (45) మరణించిన సంగతి తెలిసిందే. ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం దగ్గరలో మంగళవారం ఉదయం కనుగొన్నారు. అయితే పాస్టర్ ప్రవీణ్ పగడాలది రోడ్డు ప్రమాదం కాదంటూ కొంతమంది అనుమానాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అయితే తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఈ కేసు వివరాలను బుధవారం మీడియాకు తెలిపారు. మంగళవారం ఉదయం రోడ్డు పక్కన ఒక మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందినట్లు ఎస్పీ తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారని వివరించారు. మృతదేహం పక్కనే సెల్‌ఫోన్ కనుగొన్నామని.. ఆ ఫోన్ నుంచి చివరిగా రామ్మోహన్ అనే వ్యక్తికి కాల్ వెళ్ళినట్లు గుర్తించామన్నారు. ఆయనకు ఫోన్ చేస్తే రామ్మోహన్, అతని భార్య సంఘటన స్థలానికి వచ్చి అది ప్రవీణ్ మృతదేహంగా గుర్తించారని ఎస్పీ తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్‌లో ఉంటారని, చాలా ప్రాంతాల్లో మత బోధకుడిగా పనిచేస్తారని వారు చెప్పినట్లు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ వెల్లడించారు. దీంతో వెంటనే హైదరాబాద్‌లోని ప్రవీణ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని ఎస్పీ తెలిపారు. అయితే పాస్టర్ ప్రవీణ్ పగడాల బావమరిది అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు దర్యాప్తులో భాగంగా ఘటనా స్థలంలో పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌తో విచారణ జరిపించాలని నిర్ణయించారు. డాక్టర్ల బృందంతో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ప్రక్రియను వీడియో తీశారు. అనంతరం హైదరాబాద్ తరలించారు. మరోవైపు కొవ్వూరు టోల్ గేట్ దగ్గర ప్రవీణ్ పగడాల ద్విచక్రవాహనంపై వెళ్తున్నట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా పోలీసులు గుర్తించారు. అలాగే సోమవారం రాత్రి 11.43 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా తెలుస్తోందని పోలీసులు చెప్పారు. "మాకు లభ్యమైన ఆధారాలపై లోతుగా దర్యాప్తు చేస్తాం. కేసు విచారణ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం. ఈ కేసుకు సంబంధించి ఎవరి దగ్గరైనా ఆధారాలు ఉంటే ఇవ్వాలని కోరుతున్నాం " అని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ తెలిపారు.







# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను 21ఏరియాలో ఏర్పాటు చేయాలి: టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు


తెలుగునాడు విద్యార్థి సమాఖ్య
TNSF
తెలంగాణ రాష్ట్రం.
చాందావత్ రమేష్ బాబు
తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు
H.No. 6-37, భూపేష్ నగర్, 21 పిట్
ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
Cell : 9676206867
DATE : 25/03/2025.

శ్రీయుత గౌరవనీయులైన ఇల్లందు తహసిల్దార్ గారికి నమస్కరించి వ్రాయునది

అయ్యా.....

విషయం: ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను 21పిట్ ఏరియాలో ఏర్పాటు చేయడం గురించి

సార్ మేము అనగా తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం తెలుగు నాడు విద్యార్థి సమైక్య (టిఎన్ఎస్ఎఫ) తమరికి విన్నవించినది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం ఇల్లందు పట్టణం కు అతి సమీపంలోని పాకాల రోడ్డు 21 పిట్ ఏరియా లోని సింగరేణి స్థలంలో ఏర్పాటు చేయాలని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో వారి చదువు దృశ్య ఇది అనువైన ప్రదేశంగా ఉంటుంది దాదాపు 30 ఎకరాలలో ఉన్న సింగరేణి స్థలంలో ఈ నిర్మాణం చేస్తే విద్యార్థులు చదువుకోడానికి మరియు ఆహ్లాద వాతావరణంలో ఉండటానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎలాంటి పొల్యూషన్ లేని ఈ ప్రాంతంలో విద్యార్థులు చదువుకోవడం కోసం సరైన ప్రాంగణంగా భావిస్తున్నాం మొన్న రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, మరియు మన ఇల్లందు శాసనసభ సభ్యులు శ్రీ కోరం కనకయ్య గారుఐటిఐ మరియు వైద్యశాల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి ఇంటిగ్రేటెడ్ స్థలంలో నెలకొన్న వివాదంతో దానిని నిలిపివేశారు కాబట్టి ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇలాంటి ప్రదేశాలలో పెడితే బాగుంటుంది ఇప్పటికే ఇల్లందు ప్రాంతం ఎంతో వెనుకబడి ఉంది ఇక్కడి నుండి చాలా తరలిపోయాయని ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని కూడా కోల్పోతే మరింత వెనుకబడి భవిష్యత్ తరాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని కాబట్టి ఈ స్థలాన్ని పరిశీలించి ఇక్కడ నిర్మాణం చేపట్టాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.

ఇట్లు
చాందావత్ రమేష్ బాబు
TNSF రాష్ట్ర ఉపాధ్యక్షులు-తెలంగాణ
9676206867

నర్సంపేట,26 మార్చి(క్రాంతిన్యూస్ ):రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఇల్లందు పట్టడానికి అతి సమీపంలో ఉన్న 21 ఏరియాలో ఏర్పాటు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టిఎన్ఎస్ఎఫ్ బృందం ఇల్లందు డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు

ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం ఇల్లందు పట్టణంకు అతి సమీపంలోని పాకాల రోడ్డు 21 పిట్ ఏరియా లోని సింగరేణి స్థలంలో ఏర్పాటు చేయాలని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో వారి చదువు దృశ్య ఇది అనువైన ప్రదేశంగా ఉంటుందని దాదాపు 30 ఎకరాలలో ఉన్న సింగరేణి స్థలంలో ఈ నిర్మాణం చేస్తే విద్యార్థులు చదువుకోడానికి మరియు ఆహ్లాద వాతావరణంలో ఉండటానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎలాంటి పొల్యూషన్ లేని ఈ ప్రాంతంలో విద్యార్థులు చదువుకోవడం కోసం సరైన ప్రాంగణంగా భావిస్తున్నాం మొన్న రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మన ఇల్లందు శాసనసభ సభ్యులు శ్రీ కోరం కనకయ్య ఐటిఐ మరియు వైద్యశాల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి ఇంటిగ్రేటెడ్ స్థలంలో నెలకొన్న వివాదంతో దానిని నిలిపివేశారు కాబట్టి ప్రభుత్వం ఇల్లందుకు అందిస్తున్నా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇలాంటి ప్రదేశాలలో పెడితే బాగుంటుంది ఇప్పటికే ఇల్లందు ప్రాంతం ఎంతో వెనుకబడి ఉంది ఇక్కడి నుండి చాలా సంస్థలు తరలిపోయాయని ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని కూడా కోల్పోతే మరింత వెనుకబడి భవిష్యత్ తరాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని కాబట్టి ఈ స్థలాన్ని పరిశీలించి ఇక్కడ నిర్మాణం చేపట్టాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం అని డిప్యూటీ తాసిల్దార్ కు వివరించారు



ఈ కార్యక్రమం లో టి యన్ ఎస్ యాప్ సీనియర్ నాయకులు మట్టల రత్నాకర్,గుగులోత్ రాందాస్,ముక్కు శ్రీవేద్, వాసం వినీత్,దేవరకొండ నవీన్, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మరణించిన పెద్దంపేట్ గ్రామానికి చెందిన కుటుంబాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10000/రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఆముల నారాయణ



రామగుండం,26 మార్చి(క్రాంతిన్యూస్ ):రామగుండం నియోజకవర్గం, అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో,బండి ప్రసాద్ గౌడ్, మేరుగు కుమార్ గౌడ్,అనే ఇద్దరు గ్రామస్తులు, ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు, ఇంటి పెద్దను కోల్పోయిన రెండు కుటుంబాల సభ్యులను కలిసి పరామర్శించి, వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అంతర్గాం మండల మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ చేతుల మీదుగా ఒక్కొక్కరికి 10000 రూపాయల ఆర్థిక సాయంని అందించారు, వాళ్ళ కుటుంబానికి భవిష్యత్తులో పూర్తి భరోసాను అందిస్తామని వి హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు,

ఈ సందర్భంగా ఆముల నారాయణ మాట్లాడుతూ, విషయాన్ని విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డికి తెలుపగానే వెంటనే స్పందించి, వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయంని అందించాల్సిందిగా తెలిపారని, వారికి పెద్దంపేట గ్రామ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానీ, భవిష్యత్తులో బాధిత కుటుంబాలకు పూర్తి భరోసాను వి హెచ్ ఆర్ ఫౌండేషన్ అందిస్తుందని వారు తెలిపారు

ఈ కార్యక్రమంలో పెద్దంపేట్ మాజీ సర్పంచ్ మేరుగు గురువయ్య, బి ఆర్ ఎస్ నాయకులు మధుకర్ రెడ్డి, పెద్దంపేట్ వి హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు కోడిపుంజుల గురువేష్,తో పాటు, స్థానిక గ్రామ ప్రజలు, రామగుండం నియోజకవర్గ వివిధ డివిజన్ల వి హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు,

# బాయర్ వారి డికాల్బ్ 9217 కంకులతో అధిక దిగుబడి...

## ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.....

కమలాపూర్,26 మార్చి(క్రాంతిన్యూస్ ):బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న కంకులతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు.చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో అధిక దిగుబడిని ఇచ్చే బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 కంకులతో ప్రదర్శన క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మొక్కజొన్న పంట అధిక వర్షాలకు తట్టుకొని కింద పడకుండా ఉంటుందని అన్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ టి. అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఈ విత్తనాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఇతర మొక్కజొన్న కంపెనీల రకాలతో పోలిస్తే ఇది మేలైనదని అన్నారు.బాయిర్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ ఛాంపియన్ పి.నారాయణ రెడ్డి, వరంగల్ జిల్లా మేనేజర్లు సతీష్, శివేష్ లు మాట్లాడుతూ సన్నని బెండు, పొడవాటి కంకి కలిగి ఉండి, బెండు కొన వరకు గింజలు ఉండి, రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. అలాగే రెండు రకాల వేరు వ్యవస్థల గురించి వివరించారు.ఈ క్షేత్ర ప్రదర్శనకు 200 మంది డీలర్లు, వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా




డికాల్బ్ 9217 విత్తనం బాగుండడంతో డీలర్స్,రైతులు హర్షం వ్యక్తం చేశారు.గత నాలుగు రోజుల నుండి ఈ ప్రదర్శన క్షేత్రాన్ని వీక్షించడానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల నుండి తండోపతండాలుగా రైతులు వచ్చి చూసి, సమాచారాన్ని తెలుసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వరంగల్ సిసిఎం సతీష్,పరకాల సి సి ఎం శివేష్, పలువురు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు....

# జాబ్ మేళా సద్వినియోగపరచుకోండి.

## జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీధర్



భద్రాద్రి కొత్తగూడెం ్,26 మార్చి(క్రాంతిన్యూస్ ):భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఫాక్స్ కాన్ హైదరాబాద్ బ్రాంచ్ ల నందు పనిచేయుటకు మొత్తం 500 ఖాళీలు భారత్ బయోటెక్ హైదరాబాద్ (50) ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పనా శాఖా ఆద్వర్యంలో మార్చ్ 28 అనగ శుక్రవారం నాడు జాబేమేళా, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పాల్వంచ నందు నిర్వహించబడుతుంది. ఆకర్షణీయమైన జీతం ఇన్సెంటివ్ ఉంటుంది కావున ఈ సదావకాశాన్ని 18 నుండి 25 సంవత్సరములు గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా ఉపాధికల్పనశాఖాధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియ వేసినారు.కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమెదు చేసుకోగలరు. సంప్రదించవలసిన నెంబర్ రాజు హెచ్ఆర్ సెల్ నెం:9603312002.

ఈ ఫోన్ నెంబర్లు మరింత సమాచారాన్ని తెలుసుకోవాలని జిల్లా ఉపాధిఅధికారి కొండపల్లి శ్రీరామ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు.

# న్యాయవాదుల నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్




రామగుండం,26 మార్చి(క్రాంతిన్యూస్ ):చంపాపేట లో ఇజ్రాయెల్ అనే న్యాయవాది ని నడిరోడ్డు పై దారుణం గా హత్య చేసిన దోసులను వెంటనే అరెస్ట్ చేయాలని ,అడ్వకేట్ రక్షణ చట్టం తీసుకరావాలని ,41 ఏ .సీఆర్పీసీ ని (బి ఎన్ ఎస్ ఎస్ 30(3) ని అమెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రిలే నిరాహార దీక్ష ప్రారంభం అయ్యాయి. గోదావరి ఖని కోర్ట్ ఎదుట ఏర్పాటు చేసిన రిలే దీక్ష శిబిరాన్ని తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ “ రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని, న్యాయం కోసం పాటు పాటుపడే న్యాయవాదులకు రక్షణ లేకపోవడం అత్యంత విచారకరమని, గతంలో అడ్వకేట్ దంపతుల హత్య , నిన్నటికి నిన్న రంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాదిని నడిరోడ్డు పై హత్య చేయడం పాశవిక చర్య అని, వెంటనే బాధ్యుల పై చట్టరీత్యా చర్య తీసుకొవాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశం లో బిల్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, రక్షణ చట్టం బిల్లు ప్రవేశపెట్టేవరకు న్యాయవాదుల పోరాటాలకు పూర్తిగా మద్దతుగా వుంటామని” తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ తో పాటు నాయకులు ,సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు నడిపల్లి కిషన్ రావు,చందాల శైలజ, అసంపల్లి రవీందర్, దేశెట్టి అంజయ్య , శ్రీనివాసరావు ,పెర్క మనోహర్ ,జూపాక వెంకట్, మచ్చకుర్తి కుమార్, రాగం శ్రీధర్ ,పెట్టం వెంకటేశ్వర్లు,కిరణ్ జీ ,పులిపాక రాజకుమార్, పూదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్పొరేట్ కార్యాలయము నందు నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం.



భద్రాద్రి కొత్తగూడెం ,26 మార్చి(క్రాంతిన్యూస్ ):సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్అండ్ పిఎం ఛాంబర్ నందు బుధవారం రోజు న, సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జిఎం(పర్సనల్), ఐఆర్,పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు అధ్యక్షతన ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్టియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించారు.

1. మెయిన్ హాస్పిటల్లోని క్యాజువాలిటీ వార్డులో తగినన్ని మల్టీ పారామీటర్ మానిటర్లను ఏర్పాటు చేయాలి.

2. కంపెనీ రెఫరల్ కింద చికిత్స చేయించుకున్నప్పుడు ప్రిస్క్రిప్షన్లో సూచించిన మందుల ను యొక్క సరఫరా చేయాలని లేదా స్థానికముగా కొనుగోలు కోసం సదుపాయం కల్పించడం.

3. Ref.No: సి ఆర్ పి/ పి ఈ ఆర్ / సి/CRP/17(జి)/3409 dtd:17.12.2008 ప్రకారం కంపెనీ రెఫరల్ చికిత్స కోసం వెళ్లినప్పుడు ఏకమొత్తంగా చెల్లింపు చేసే లోకల్ కన్వేయన్స్ ఛార్జీలు రూ:300/- ను ప్రస్తుత చార్జీల ప్రకారం ఎటువంటి బిల్లులు/పత్రాలు లేకుండా పెంచాలి.

4. అధికారుల వలె ఎన్సిడబల్యూఏ (NCWA) ఉద్యోగులకు కూడా వారి వారి సొంత ఊరి స్థలాన్ని మార్చుకోవటానికి ఒక సారి అవకాశాన్ని కల్పించాలి.

5. మెయిన్ హాస్పిటల్ క్యాజువాలిటీ వార్డు నందు వాటర్ ప్యూరిఫైయర్ ను ఏర్పాటుచేయాలి.

6. సెంట్రల్ వర్క్షాప్లో మౌల్డింగ్ పనులకు సిలికా ఇసుక అందుబాటులో లేకపోవడంతో, సాధారణ ఇసుకను ఉపయోగించి మౌల్డింగ్ పనులు జరుగుతున్నాయి, ఫలితంగా ఉత్పత్తుల నాణ్యత తక్కువగా ఉంది కావున తగినంత సిలికా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి.

7. సెంట్రల్ వర్క్షాప్ మరియు ఆటోమొబైల్ వర్క్షాప్లో నూతన సెక్యూరిటీ గదిని నిర్మించాలి.

8. చిన్న పిల్లల వార్డులో భద్రతా కొరకు సైడ్ గార్డులతో పడకలను ఏర్పాటుచేయాలి.

9. అత్యవసర సందర్భాలలో కాల్లు/ఫిర్యాదులను స్వీకరించడం కొరకు మాత్రమే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మరియు సివిల్ డిపార్ట్మెంట్లో 24/7 మొబైల్ నంబర్ను ఏర్పాటుచేయాలి.

పైన పేర్కొన్న తొమ్మిది అంశాలపై సుదీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జిఎం(పర్సనల్), ఐఆర్,పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు తెలియజేశారు

ఈ కార్యక్రమం లో జిఎం(పర్సనల్), ఐఆర్,పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) %-%కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) బి. రాజ గోపాల్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, ఈఈ(సివిల్) క్రాంతి, ఐఎన్టియూసి కార్పొరేట్ ప్రతీధులు సంజయ్, లలిత లక్ష్మి, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు మరియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు

మన క్రాంతి KR TV
గురువారం 27 మార్చి 2025

# ఆరోగ్య క్రాంతి

epaper.krtvnews.com

## తవుడును అంత తేలిగ్గా తీసిపారేయవద్దు..

### ఎన్నో పోషకాలకు నెలవు ఇది..!



హెల్త్ న్యూస్ ,26 మార్చి(క్రాంతిన్యూస్ ):పశువులకు దాణాగా తవుడు వేస్తుంటారన్న విషయం అందరికీ తెలిసిందే. తవుడులో ఎన్నో పోషకాలు ఉంటాయి. ధాన్యం పొట్టు కనుక ఇందులో అనేక పోషకాలు లభిస్తాయి. కాబట్టే ఆ తవుడును తినే పశువులు ఆరోగ్యంగా ఉంటున్నాయి. కానీ మనం పాలిష్ చేసిన బియ్యాన్ని తింటున్నాం. రోగాల బారిన పడుతున్నాం. అయితే తవుడును కూడా తినవచ్చని ప్రకృతి వైద్య నిపుణులు చెబుతున్నారు. తవుడును నేరుగా తినలేకున్నా దాంతో టీ డికాషన్ తయారు చేసి తాగవచ్చు. మీరు తినే ఆహారాలపై కాస్త చల్లి తినవచ్చు. ఎన్నో పోషకాలకు నెలవుగా ఉండే తవుడును తినడం వల్ల అనేక లాభాలు ఉంటాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. తవుడులో ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి

**గుండె పోటు రాదు..**

ముఖ్యంగా ఫెరూలిక్ యాసిడ్, పి-కౌమారిక్ యాసిడ్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. తవుడులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులను తగ్గించడంలోనూ ముఖ్య పాత్ర పోషిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తవుడును తినడం వల్ల శరీరంలోని అనేక కణాలు ఉత్తేజితం అవుతాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

తవుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. దీంతో రోజూ సాఫీగా విరేచనం అవుతుంది. పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తవుడును తీసుకోవడం వల్ల లాక్టోబేసిల్లస్ బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. అలాగే మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కనుక తవుడును ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇక దీన్ని తింటే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**కొలెస్ట్రాల్‌కు చెక్..**

తవుడులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే ప్రమాదాలను నివారిస్తాయి. తవుడును ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. తవుడు నుంచి తయారు చేసే రైస్ బ్రాన్ ఆయిల్ మనకు మేలు చేస్తుంది. ఈ ఆయిల్ గుండెకు ఆరోగ్యాన్ని అందిస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఫైటో కెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండెను రక్షిస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తవుడును ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె పోటు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. తవుడు వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగవు. అధిక బరువు తగ్గుతారు. ఇంకా ఎన్నో లాభాలు దీని వల్ల ఉంటాయి. కనుక తవుడును కచ్చితంగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## గర్భిణీలకే కాదు.. అందరికీ విటమిన్ బి9అవసరమే..

### ఇది లోపిస్తే ఏమవుతుందంటే..?




హెల్త్ న్యూస్ ,26 మార్చి(క్రాంతిన్యూస్ ): విటమిన్ బి9.. దీన్నే ఫోలిక్ యాసిడ్ అని కూడా అంటారు. సాధారణంగా గర్భంతో ఉన్న మహిళలకు మాత్రమే ఈ విటమిన్ ఎక్కువగా అవసరమని అందరూ భావిస్తారు. ఎందుకంటే ఫోలిక్ యాసిడ్ ఉండే ఆహారాలను తింటే గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. అవయవాలు సరిగ్గా నిర్మాణం అవుతాయి. పుట్టుక లోపాలు రాకుండా నివారించవచ్చు. కనుకనే గర్భిణీలకు ఫోలిక్ యాసిడ్ ఉండే ఆహారాలను తినాలని చెబుతుంటారు. అలాగే ఆ ట్యాబ్లెట్లను కూడా వేసుకోవాలని డాక్టర్లు ఇస్తుంటారు. అయితే వాస్తవానికి ఫోలిక్ యాసిడ్ కేవలం గర్భిణీలకే కాదు, అందరికీ అవసరమే. మన శరీరానికి ఉపయోగపడే అనేక విటమిన్లలో విటమిన్ బి9 కూడా ఒకటి. ఇది అనేక జీవక్రియలను నిర్వహిస్తుంది.

**పిల్లల్లో రక్తహీనత..**

ఫోలిక్ యాసిడ్ మన శరీరంలో తనంతట తానుగా తయారు కాదు. దీన్ని బయటి నుంచి తీసుకోవాలి. కనుక విటమిన్ బి9 ఉండే ఆహారాలను తినాలి. మన శరీరంలో ఎప్పటికప్పుడు శక్తి స్థాయిలను నిర్వహించడంలో విటమిన్ బి9 ముఖ్య పాత్ర పోషిస్తుంది. అలాగే ఈ విటమిన్ ఉండే ఆహారాలను తింటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. వెన్నెముక దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. నాడీ సంబంధ సమస్యలు తగ్గుతాయి. పిల్లల్లో ఫోలిక్ యాసిడ్ లోపం ఉంటే రక్తహీనత వస్తుంది. శారీరకంగా ఎదుగుదల కూడా ఉండదు. ఈ లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు వెంటనే అలర్ట్ అవ్వాలి. డాక్టర్‌చే పరీక్షలు చేయించి అవసరం అయినంత మేర మందులను వాడాలి.

**తెల్ల రక్త కణాలు తక్కువగా..**

ఫోలిక్ యాసిడ్ లోపం టీనేజీ ఆడపిల్లల్లో ఉంటే వారికి సంతానం కలిగే అవకాశాలు తక్కువగా ఉంటాయి. గర్భధారణలో సమస్యలు తలెత్తుతాయి. 30 ఏళ్లు దాటిన వారిలో ఫోలిక్ యాసిడ్ లోపిస్తే ఎముకలు గుల్లబారి పెళుసుగా మారుతాయి. త్వరగా విరిగిపోయే అవకాశం ఉంటుంది. అలాగే గుండె జబ్బులు, జుట్టు రాలిపోవడం వంటి సమస్యలు వస్తాయి. కనుక కేవలం గర్భిణీలే కాదు, అందరూ విటమిన్ బి9 తగ్గకుండా చూసుకోవాలి. విటమిన్ బి9 మనకు పలు ఆహారాల్లో లభిస్తుంది. విటమిన్ బి9 లోపిస్తే రక్తహీనత, విరేచనాలు, తెల్ల రక్త కణాల సంఖ్య తక్కువగా ఉండడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. చర్మం పాలిపోయి ఉంటుంది. బరువు తగ్గుతారు. త్వరగా అలసిపోతారు. బాగా నీరసంగా కూడా ఉంటుంది.

**విటమిన్ బి9 ఉండే ఆహారాలు..**

ఫోలిక్ యాసిడ్ మనకు రోజుకు 100 మైక్రోగ్రాముల మేర అవసరం అవుతుంది. గర్భిణీలకు అయితే 400 నుంచి 500 మైక్రోగ్రాముల వరకు ఫోలిక్ యాసిడ్ అవసరం. టీనేజ్‌లో ఉన్నవారికి రోజుకు 200 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి9 అవసరం అవుతుంది. విటమిన్ బి9 మనకు మటన్ లివర్, మాంసం, గుడ్లు, పాలు, పండ్లు, ధాన్యాలు తదితరాల్లో అధికంగా లభిస్తుంది. పాలకూరలో ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. అలాగే తోటకూర, చుక్కకూర, బీన్స్, చిక్కుడు జాతి గింజలు, పప్పు ధాన్యాలు, నారింజ పండ్లు, నిమ్మజాతి పండ్లు, బీట్‌రూట్, పొద్దు తిరుగుడు విత్తనాలు, పల్లీలు, పుట్టగొడుగులు, బొప్పాయి పండ్లు, క్యారెట్లు, పచ్చి బఠానీలు, చేపలు, పాలు, పైనాపిల్, అరటి పండు, మొక్కజొన్న, క్యాబేజీ, టోఫు వంటి వాటిల్లో మనకు ఫోలిక్ యాసిడ్ అధికంగా లభిస్తుంది. ఈ ఆహారాలను తరచూ తింటే ఫోలిక్ యాసిడ్ లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు.

## జుట్టుకు రంగు వేస్తున్నారా? క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఎక్కువట జాగ్రత్త!



హెల్త్ న్యూస్ ,26 మార్చి(క్రాంతిన్యూస్ ): ఈ మధ్య కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి కారణాల వల్ల చాలా మంది చిన్న వయసులోనే తెల్లజుట్టు సమస్యతో బాధపడుతున్నారు. దీంతో జుట్టు నల్లగా కనిపించడానికి వివిధ రకాల హెయిర్ కలర్స్ వాడుతుంటారు. అలాగే కొందరు ఫ్యాషన్ పేరుతో కూడా రకరకాల రంగులను జుట్టుకు వేసుకుంటున్నారు. అయితే, ఇలా జుట్టుకు రంగు వేసుకుంటే చూడటానికి బాగానే ఉన్నా.. తరచూ వేసుకోవడం వల్ల కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హెయిర్ కలర్ వేసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

**జుట్టుకు రంగు వేసుకోవడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్:**

**పొడిగా మారుతుంది :** వెంట్రుకలకు రంగు వేసుకోవడం వల్ల హెయిర్‌లోని సహజ నూనెలు తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా జుట్టు పొడిగా మారి నిర్జీవంగా తయారవుతుందని వివరిస్తున్నారు.

**పెళుసుగా మారడం :** ఎక్కువగా హెయిర్ కలర్స్ వేసుకోవడం వల్ల జుట్టు క్యూటికల్స్ దెబ్బతింటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల జుట్టు పెళుసుగా మారి తెగిపోతుందని.. అలాగే ఎక్కువగా రాలిపోయే అవకాశం ఉందని వెల్లడిస్తున్నారు.

**చికాకు, అలర్జీ :** ముఖ్యంగా, మార్కెట్‌లో లభించే చాలా హెయిర్ కలర్స్‌లో రసాయనాలను ఉపయోగిస్తారు. అయితే, కొంతమందికి ఈ కెమికల్స్ పడకపోవచ్చని నిపుణులు అంటున్నారు. ఇలాంటి వారు జుట్టుకు రంగు వేసుకోవడం వల్ల చికాకు, దురద, చర్మం ఎర్రగా మారడం, వాపు, అలర్జీ వంటి లక్షణాలు కనిపిస్తాయని హెచ్చరిస్తున్నారు. 2007లో 'కాంటాక్ట్ డెర్మటైటిస్' జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ఈ పరిశోధనలో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన డెర్మటాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జోహన్ హెచ్. డెల్లర్స్ పాల్గొన్నారు.

**శ్వాసకోశ సమస్యలు :** కొన్ని హెయిర్ కలర్స్‌లో అమ్మోనియా అనే రసాయనాన్ని ఉపయోగిస్తారు. అయితే, దీనివల్ల కొందరిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది:** దీర్ఘకాలికంగా జుట్టుకు రంగులు వేసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, హెయిర్ కలర్ వేసుకునే ముందు ఒకటికి నాలుగు సార్లు ఆలోచించాలని సలహా ఇస్తున్నారు.

ముఖ్యంగా పారాఫెనిలెనిడియమైన్ అనే కెమికల్ ఉన్న హెయిర్ డై వాడడం వల్ల జుట్టు ఊడడం, చుండ్రు, శ్వాస కోశ సమస్యలు, కళ్ల చికాకు, ఎరుపు, నీరు కారడం వంటి సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, వీలైనంత వరకు రసాయనాలు ఉన్న హెయిర్ డైలకు దూరంగా ఉండడం మంచిదని సూచిస్తున్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో జుట్టుకు రంగులు వాడాలనుకుంటే కేశ ఆరోగ్య నిపుణులను సంప్రదించి వారి సూచనలు పాటించాలని సలహా ఇస్తున్నారు.



# క్రీడలు





## ఐపీఎల్‌లో 150 వికెట్లు.. బుమ్రాను దాటేసిన రషీద్..!



స్పోర్ట్స్ న్యూస్ ,26 మార్చి(క్రాంతిన్యూస్ ):బ్యాటర్ల మెరుపులతో భారీ స్కోర్లు నమోదవుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో కొందరు స్టార్ బౌలర్లు తమ ముద్ర వేస్తున్నారు. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ.. ప్రత్యర్థి ఆటగాళ్ల జోరుకు కళ్లెం వేస్తున్నారు. గుజరాత్ టైటన్స్ కు ఆయువుపట్టులా మారిన రషీద్ ఖాన్ వ్యక్తిగతంగా అరుదైన మైలురాయికి చేరుకున్నాడు. మిస్టరీ బౌలింగ్‌తో ఇరుకున పెట్టే ఈ స్పిన్నర్ 150 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మార్చి 25న నరేంద్ర మోడీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రషీద్ ఈ ఘనత సాధించాడు. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యాను ఔట్ చేసి.. 150 క్లబ్‌లో చేరాడీ అఫ్గనిస్థాన్ సారథి. ఈ క్రమంలోనే ముంబై ఇండియన్స్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రికార్డును రషీద్ బద్దలు కొట్టాడు. ముంబై యార్కర్ కింగ్ కంటే వేగంగా 150 వికెట్ల ఫీట్ సాధించాడీ స్పిన్నర్. బుమ్రా 124 మ్యాచుల్లో ఈ మైలురాయికి చేరుకుంటే.. రషీద్ కేవలం 122 మ్యాచుల్లోనే 6.86 ఎకానమీతో నూట యాభై వికెట్ల క్లబ్‌లో చేరిపోయాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలో తక్కువ మ్యాచుల్లోనే 150 వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు రషీద్. వెటరన్ పేసర్ లసిత్ మలింగ 105 మ్యాచుల్లో.. యజ్వేంద్ర చాహల్ 118 మ్యాచుల్లో ఈ ఘనత సొంతం చేసుకున్నారు.

ఆ ఎడిషన్‌లో అత్యుత్తమ ప్రదర్శన

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడిగా 2017లో ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు రషీద్. ఐదు సీజన్లు ఆరెంజ్ ఆర్మీతో కొనసాగిన అతడిని 2022 వేలంలో గుజరాత్ టైటాన్స్ భారీ ధరకు కొన్నది. ఈ ఏడాది హార్దిక్ పాండ్యా సారథ్యంలో బ్యాటుతో, బంతితో రాణించిన రషీద్.. తమ ఫ్రాంచైజీ టైటిల్ విజేతగా అవతరించడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రషీద్ అత్యుత్తమ ప్రదర్శన విషయానికొస్తే.. 2023 సీజన్‌లో అతడు బంతితో చెలరేగిపోయాడు. ఈ ఎడిషన్‌లో 17 ఇన్నింగ్స్‌ల్లో 20.44 సగటుతో 27 వికెట్లు పడగొట్టాడు.

## వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో జట్ల సంఖ్య పెరుగబోతుందా..?




స్పోర్ట్స్ న్యూస్ ,26 మార్చి(క్రాంతిన్యూస్ ): వుమెన్స్ ప్రీమియర్ లీగ్ గత మూడేళ్లు కొనసాగుతున్నది. రాబోయే రోజుల్లో లీగ్‌లో పాల్గొనే జట్ల సంఖ్యను పెంచున్నారనే వార్తలు వస్తున్నాయి. గతంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఎనిమిది జట్లు ఉండగా.. 2022 జట్ల సంఖ్యను పదికి పెంచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే డబ్ల్యూపీఎల్‌లో జట్ల పెంపుపై ఐపీఎల్ చైర్మన్, డబ్ల్యూపీఎల్ కమిటీ సభ్యుడు అరుణ్ ధుమాల్ క్లారిటీ ఇచ్చారు. డబ్ల్యూపీఎల్ చాలా అభివృద్ధి చెందిందని.. ప్రస్తుతం జట్ల సంఖ్యను పెంచే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్లు పాల్గొంటున్నాయి.

డబ్ల్యూపీఎల్ కమిటీకి బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ అధ్యక్షత వహిస్తున్నారు. వాస్తవానికి, మూడు సీజన్ల తర్వాత డబ్ల్యూపీఎల్‌లో జట్ల సంఖ్యను పెంచాలని బోర్డు ప్రణాళికను రూపొందించింది. ప్రస్తుతం సంఖ్యను పెంచే విషయంలో బోర్డు తొందరపడడం లేదని.. టోర్నీని మరింత అభివృద్ధి చేయడం, ఏదైనా జట్టును కొత్తగా చేర్చే ముందు దాన్ని మరింత బలోపేతం చేయాలని.. అదనంగా జట్లను చేర్చే తక్షణ ప్రణాళిక ఏం లేదని ధుమాల్ తెలిపారు. ఇటీవల డబ్ల్యూపీఎల్‌కు ఆదరణ పెరిగింది. స్టేడియంలోనూ ప్రేక్షకులు కనిపిస్తున్నారు. అదే సమయంలో బ్రాడ్‌కాస్టర్స్‌కు సైతం వ్యూయర్‌షిప్ దక్కుతున్నది. దాంతో ప్రపంచవ్యాప్తంగా మహిళ క్రికెట్‌ను బలోపేతం చేసిందని.. ఈ లీగ్ రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని.. మహిళల క్రికెట్‌కు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు ధుమాల్ వివరించారు. ఇదిలా ఉండగా ఇటీవల డబ్ల్యూపీఎల్ మూడో ఎడిషన్ ముగిసిన విషయం తెలిసిందే. రెండోసారి ముంబయి ఇండియన్స్ టైటిల్‌ను గెలిచింది. ఐపీఎల్ ఫార్మాట్ డబ్ల్యూపీఎల్‌కు వర్తించదు. ఈ సీజన్‌లో డబ్ల్యూపీఎల్ మ్యాచుల హోస్టింగ్‌ను బీసీసీఐ బరోడా, లక్నో, ముంబయి, బెంగళూరుకు అప్పగించింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కులు రూ.951 కోట్లకు అమ్ముడుపోయిన విషయం తెలిసిందే.

## జూన్‌లో ఇంగ్లండ్ పర్యటన..
### భారత 'ఏ' జట్టుతో వెళ్లనున్న సీనియర్లు వీళ్లే..!



స్పోర్ట్స్ న్యూస్ ,26 మార్చి(క్రాంతిన్యూస్ ): ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ఆద్యంతం ఆసక్తిగా సాగుతోంది. ఈ టోర్నీ ముగియగానే భారత ఆటగాళ్లు ఇంగ్లండ్ పర్యటనకు బయల్దేరనున్నారు. టూర్‌లో భాగంగా ఆతిథ్య జట్టుతో టీమిండియా 5 టెస్టుల సిరీస్ ఆడనుంది. ఇరుజట్ల మధ్య జూన్ 20 న తొలి టెస్టు జరుగనుంది. ఈ నేపథ్యంలో ఇండియా 'ఏ' టీమ్‌ను ఇంగ్లండ్ పంపేందుకు బీసీసీఐ సిద్ధమైంది. జూనియర్లతో పాటు సీనియర్ జట్టులోని పలువురు కీలక ఆటగాళ్లు కూడా వెళ్లతారని సమాచారం. ప్రాక్టీస్ మ్యాచుల్లో ఆడడం ద్వారా వీళ్లు అక్కడి పరిస్థితులకు త్వరగా అలవాటు పడతారు. అందుకే సీనియర్లను భారత ఏ జట్టుతో పంపాలని బీసీసీఐ భావిస్తోందట.

జూన్‌లో ఐదు టెస్టుల సిరీస్ కంటే ముందు ఇంగ్లండ్ లయన్స్‌తో భారత ఏ జట్టు నాలుగు రోజుల మ్యాచ్‌లు రెండు ఆడనుంది. తొలి మ్యాచ్ స్పిట్‌ఫైర్ మైదానంలో, రెండో మ్యాచ్ నార్తంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఇండియా ఏ టీమ్‌కు రుతురాజ్ గైక్వాడ్ సారథ్యం వహించే అవకాశముంది. శ్రేయస్ అయ్యర్, దేశవాళీలో సెంచరీలతో చెలరేగుతున్న కరుణ్ నాయర్‌లు స్క్వాడ్‌కు ఎంపికయ్యే వీలుంది. కుర్రాళ్లు, సీనియర్లతో కూడిన భారత ఏ జట్టుకు దిశానిర్దేశం చేసేందుకు హెడ్‌కోచ్ గౌతం గంభీర్ కూడా ఇంగ్లండ్ వెళ్లాడని టాక్. జూనియర్లతో పాటు ఇంగ్లండ్ విమానం ఎక్కే సీనియర్ ఆటగాళ్లు ఎవరు? అనేది త్వరలోనే తెలియనుంది.

భారత్, ఇంగ్లండ్‌ల మధ్య జూన్ 20న తొలి టెస్టు మ్యాచ్ లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో జరుగనుంది. జూలై 2 నుంచి ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్టు.. లార్డ్స్ వేదికగా జూలై 10వ తేదీన మూడో మ్యాచ్ ఉంటాయి. జూలై 23న జరిగే నాలుగో టెస్టుకు మాంచెస్టర్‌లోని స్టేడియం, జూలై 31న మొదలయ్యే ఐదో టెస్టుకు కెన్నింగ్‌టన్ ఓవల్ మైదానం వేదిక కానున్నాయి. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా చేతిలో చిత్తుగా ఓడిన టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే అవకాశాన్ని చేజార్చుకున్న విషయం తెలిసిందే. అందుకే.. ఇంగ్లండ్ సిరీస్‌ను రోహిత్ సేన ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనుంది.

## పైలట్ అవ్వాలనుకున్నా.. అందుకే మైదానంలో పక్షిలా విన్యాసాలు..!

స్పోర్ట్స్ న్యూస్ ,26 మార్చి(క్రాంతిన్యూస్ ): ప్రపంచ క్రికెట్‌లో బెస్ట్ ఫీల్డర్ ఎవరు? అంటే ఒకప్పుడు జాంటీ రోడ్స్ పేరు చెప్పేవారు అందరు. ఇప్పుడు మాత్రం న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిఫ్స్ గుర్తుకు వస్తాడు అందరికి. ఈ కివీ ఆటగాడు మామూలోడు కాదు. బ్యాటుతో, బంతితో రాణించడమే కాదు తన మెరుపు ఫీల్డింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను రెప్పపాటులో పెవిలియన్ పంపించగలడు కూడా. బౌండరీ లైన్ వద్ద పక్షిలా గాల్లోకి ఎగురుతూ నమ్మశక్యంకానీ రీతిలో బంతిని అడ్డుకుంటాడు ఫిలిప్స్. ఇలా మూడు విభాగాల్లో ఫ్యాన్స్‌ను అలరిస్తున్న కివీస్ బ్యాటర్ ఒకప్పుడు పైలట్ కావాలనుకున్నాడట. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫిలిఫ్స్ మార్చి 25న పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాట చెప్పాడు. 'నాకు విమానాలు అంటే ఇష్టం. అవి గాల్లో ఎగురుతుంటే ఆసక్తిగా గమనించేవాడిని. పైలట్ల మాదిరిగా నాకూ ఆకాశంలో విమానం నడపాలని అనిపించేది. అసలు నాకు వాటి మీద ఎందుకు ఇష్టం పెరిగిందో తెలియదు.

ఎలాగైనా సరే పెద్దయ్యాక మాత్రం పైలట్ అవ్వాలనుకున్నా. అయితే.. క్రికెటర్‌గా మారాను. అందుకే కాబోలు మైదానంలో పక్షిలా గాల్లో ఎగురుతూ బంతిని ఒడిసిపడతాను. బౌండరీ లైన్ వద్ద ఒంటి చేత్తో సిక్సర్లు ఆపడంలో ఉండే కిక్కే వేరు. ఒకవేళ క్రికెట్‌ను కెరియర్‌గా ఎంచుకోక పోయిఉంటే కచ్చితంగా పైలట్ అయ్యేవాడిని' అని వరల్డ్ క్లాస్ ఫీల్డర్ వెల్లడించాడు. ఈమధ్యే ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఈ కివీ ఆల్‌రౌండర్ కళ్లు చెదిరే క్యాచ్ పట్టాడు. టీమిండియా ఆటగాడు శుభ్‌మన్ గిల్ కొట్టిన బంతిని గాల్లోకి డైవ్ చేస్తూ..



అద్భుతమైన క్యాచ్ పట్టి అందర్నీ ఆశ్చర్యపరిచాడు.

న్యూజిలాండ్‌కు వలస వచ్చి..

ఫిలిఫ్స్ తల్లిదండ్రులది దక్షిణాఫ్రికా. అయితే.. అతడికి ఐదేళ్లు ఉన్నప్పుడు వాళ్ల కుటుంబం న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌కు వలస వెళ్లింది. అక్కడికి వెళ్లాక ఫిలిఫ్స్ క్రికెట్ మీద ఇష్టం పెంచుకున్నాడు. జూనియర్ జట్టు తరపున స్పిన్ ఆల్‌రౌండర్‌గా రాణిస్తూ.. ఫీల్డింగ్‌లో అద్భుతమై క్యాచులు అందుకునేవాడు. దాంతో, సెలక్టర్ల దృష్టిలో పడిన ఫిలిఫ్స్ 2017లో సీనియర్ జట్టుకు ఎంపికయ్యాడు.

టీ20 స్పెషలిస్ట్ అయిన ఇతడు 2021లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ , ముంబై ఇండియన్స్ జట్లకు ఆడిన కివీ బ్యాటర్‌ను 2025 మెగా వేలంలో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది.

# ఆస్కార్‌కు ఎంట్రీ ఇచ్చిన చిత్రం..

## ఇండియాలో రిలీజ్ లేనట్లే



యూకే తరపున ఆస్కార్ కు అధికారికంగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'సంతోష్' అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కించుకున్న ఈ సినిమా భారత్ రిలీజ్‌కు మాత్రం అడ్డంకులు ఏర్పడ్డాయి. ఇందులో పలు సున్నితమైన అంశాలను చూపించడంపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని టీమ్ తాజాగా వెల్లడించింది. అందుకే దీనిని భారత్‌లో విడుదల చేయడం లేదని చెప్పింది.

చిన్న వయసులోనే భర్తను కోల్పోయిన ఒక మహిళ కథగా ఈ సినిమాను రూపొందించారు. భర్త మరణం తర్వాత ఆమె పోలీస్‌గా మారడం.. ఒక యువతి హత్య కేసు ఛేదించే సమయంలో తనకు ఎదురైన సవాళ్లు ఏమిటి? అన్న కోణంలో దీనిని సిద్ధం చేశారు. కుల వివక్ష, అధికారుల క్రూరత్వం, లైంగిక వేధింపులు వంటి అంశాలను ఇందులో చూపించారు. దీనిపై సెన్సార్ అభ్యంతరం వ్యక్తం చేసిందని 'సంతోష్' నటి షాహనా గోస్వామి తెలిపారు.

తాజాగా మీడియాతో మాట్లాడిన ఆమె తమ సినిమా ఇండియాలో రిలీజ్ కాకపోవడంపై స్పందించారు. "భారత్‌లో మా చిత్రాన్ని విడుదల చేయాలని ఎంతగానో ప్రయత్నించాం. అయితే సెన్సార్ బోర్డు మాకు ఎన్నో సూచనలు చేసింది. పలు సన్నివేశాలను తొలగించాలని చెప్పింది. ఒకవేళ సెన్సార్ చెప్పినట్టే చేస్తే.. మా కథలోని తీవ్రత పోతుంది. చేసేది లేదు. అందుకే మా సినిమా ఇక్కడ థియేటర్స్‌లో విడుదల కావడం లేదు. స్క్రిప్ట్ దశలో ఉన్నప్పుడు మా సినిమాని అందరూ అంగీకరించారు. కానీ, ఇప్పుడు మా చిత్రానికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి" అని ఆమె చెప్పారు. బ్రిటిష్-ఇండియన్ ఫిల్మ్ డైరెక్టర్ సంధ్యా సూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మైక్, జేమ్స్ దీనిని నిర్మించారు. గతేడాది మే నెలలో ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. జనవరిలో దీనిని భారత్‌లో విడుదల చేయాలని భావించినప్పటికీ అది జరగలేదు. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో యూకే తరపున ఇది ఆస్కార్‌కు అధికారికంగా ఎంట్రీ ఇచ్చింది. డిసెంబర్‌లో షార్ట్ లిస్ట్ అయినప్పటికీ చివరకు విజయాన్ని అందుకోలేకపోయింది.

# మంగళవారం సీక్వెల్‌లో శ్రీలీల.?



ఏడేండ్ల కిందట ఆర్ఎక్స్ 100 సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన దర్శకుడు అజయ్ భూపతి. అంచనాలు లేకుండా వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించడమే కాకుండా తొలి సినిమాతోనే నటుడు కార్తికేయని స్టార్ హీరోని చేసింది. అయితే ఆ సినిమా అనంతరం అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన మహాసముద్రం ఫ్లాప్ అవ్వగా.. చాలా గ్యాప్ తీసుకుని మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తన లక్కీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా పెట్టి సినిమా తీశాడు. ప్రియదర్శి ఇందులో కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది.

అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు అజయ్ భూపతి ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్ అయితే బాగుంటుందని దర్శకుడు ఆలోచిస్తున్నట్లు సమాచారం. కాగా దీనికి సంబంధించి ప్రస్తుతం వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మొదటి పార్ట్‌లాగే ఇందులో కూడా కథానాయిక గ్రామీణ యువతి పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# మిషన్ గన్‌తో వీరుడిలా..



నేచురల్ స్టార్ నాని సినిమాలకి ఆడియన్స్‌లో ఎంత క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన నటించిన సినిమాలకి మినిమం రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇటీవల పంథా మార్చారు. ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్స్‌పై దృష్టి పెడుతూ ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా నాని 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ అనే మూవీ చేస్తున్నారు. మ్యాడ్ మ్యాక్స్ స్టైల్ షేడ్స్‌తో మిక్స్ చేసిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో మేకర్స్ తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ మూవీ నుంచి 'రా స్టేట్‌మెంట్' పేరుతో ఓ వీడియో రిలీజ్ కాగా, ఇందులో వినిపించిన డైలాగ్?లు, నాని లుక్, గెటప్ అన్నీ ఊరమాస్? అన్నట్టుగా ఉన్నాయి.

ఇక నాని గెటప్ అయితే అదిరిపోయింది. రెండు జడలతో రా అండ్ రస్టిక్ లుక్?లో కనిపించి సినిమాపై అంచనాలు మరింత పెంచేశాడు. ఇక తాజాగా విడుదలైన నాని లుక్ పోస్టర్ ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. మిషన్ గన్ తో, వీరుడిలా కనిపిస్తున్న నాని వర్షాన్ని తట్టుకుని నిలబడి కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్ చూస్తుంటే వెండితెరపై హైవోల్టేజ్ వైబ్ దక్కడం గ్యారెంటీ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. 1980ల కాలాన్ని ఆధారంగా మ్యాడ్ మ్యాక్స్ శైలిలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా బడ్జెట్ సుమారు 110-120 కోట్లు వరకు ఉండే అవకాశం ఉంది. 2026 మార్చి 26న ఈ చిత్రం రిలీజ్ కానుందని మేకర్స్ ప్రకటించారు. కాని అదే సమయానికి రామ్ చరణ్-బుచిబాబు దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కూడా విడుదల కావొచ్చనే టాక్ నడుస్తుంది.

# అసలు పేరుతో చిరంజీవి

## అనిల్ రావిపూడి ఆసక్తికర అప్‌డేట్

చిరంజీవి హీరోగా తాను తెరకెక్కించనున్న సినిమాకి సంబంధించి దర్శకుడు అనిల్ రావిపూడి అప్‌డేట్ ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టి, అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. "స్క్రిప్టు వినిపించడం పూర్తయింది. గ్రీన్ సిగ్నల్ వచ్చింది. చిరంజీవి గారికి నా కథలో పాత్ర 'శంకర్ వరప్రసాద్'ని పరిచయం చేశా. ఆయనకు ఆ రోల్ బాగా నచ్చింది. ఇంకెందుకు ఆలస్యం.. మంచి ముహూర్తంతో.. 'చిరు'నవ్వుల పండగబొమ్మకి శ్రీకారం" అని పేర్కొన్నారు.



చిరంజీవి అసలు పేరు శివశంకర వరప్రసాద్ అన్న సంగతి తెలిసిందే. అనిల్ ఇచ్చిన అప్‌డేట్‌ని బట్టి.. ఈ కొత్త సినిమాలో చిరంజీవి.. శంకర్ వరప్రసాద్‌గా నటించనున్నారని అర్థమవుతోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న చిత్రమిదే. కామెడీ, యాక్షన్ అంశాల మేళవింపుగా రూపొందనుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్లకు అవకాశం ఉండగా.. ఓ పాత్ర కోసం అదితిరావు హైదరి పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్నారు. మరోవైపు, చిరంజీవి 'విశ్వంభర'లో నటిస్తున్నారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో ఓ సినిమా చేయనున్నారు.

శంకర్ పేరుతో చిరు సినిమాలు..

150కిపైగా సినిమాల్లో నటించిన చిరంజీవి.. చాలా తక్కువ సినిమాల్లోనే శంకర్ పేరుతో సందడి చేశారు. 'లంకేశ్వరుడు' సినిమాలో శివ శంకర్‌గా, 'ఇంద్ర'లో శంకర్ నారాయణ, 'శంకర్‌దాదా ఎంబీబీఎస్', 'శంకర్‌దాదా జిందాబాద్'లో శంకర్‌ప్రసాద్‌గా నటించారు.



# షారుక్, సల్మాన్‌లను అపార్థం చేసుకున్నా: ఆమిర్ ఖాన్

ఆమిర్ ఖాన్ కెరీర్‌లోనే ఉత్తమ చిత్రంగా నిలిచింది 'దంగల్'. 2016లో విడుదలైన ఈ సినిమా భారతీయ సినీ పరిశ్రమలోనే చరిత్ర సృష్టించింది. మొదట ఈ సినిమాను తాను అంగీకరించాలని అనుకోలేదని ఆమిర్ తెలిపారు. ఈ సినిమా విషయంలో షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్‌లను అపార్థం చేసుకున్నట్లు సరదాగా చెప్పారు.

"నా సినిమాలను ట్రెండ్‌కు తగినట్లు, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా ఎంపిక చేసుకుంటాను. బాక్సాఫీస్ నంబర్ల కంటే నా వ్యక్తిగత నమ్మకం ఆధారంగా ఎంచుకున్న సినిమాలు ఎన్నోసార్లు హిట్‌గా నిలిచాయి. 'లగాన్', 'దంగల్' సినిమాలే ఇందుకు ఉదాహరణ. 'దంగల్' సినిమా స్క్రిప్ట్ నా దగ్గరకు వచ్చినప్పుడు నా కెరీర్‌ను దెబ్బతీయడం కోసం షారుక్ , సల్మాన్‌లు పంపారని అపార్థం చేసుకున్నాను. స్క్రిప్ట్ చదివాక ఓకే చెబుతానని దర్శకుడికి చెప్పాను. నితీశ్ తివారీ మాత్రం నేనే ఈ సినిమా చేయాలని పట్టుబట్టారు. నాకోసం 15 సంవత్సరాలైనా వేచి ఉంటానన్నారు. స్క్రిప్ట్ చదివాక చాలా శక్తిమంతమైనదిగా అనిపించింది. 'దంగల్'కు ముందే నేను 'ధూమ్ 3' చేశాను. అందులో యంగ్‌లుక్‌లో కనిపించాను. వెంటనే ఈ సినిమాలో తండ్రి పాత్ర పోషించేందుకు సంకోచించాను. స్క్రిప్ట్ నచ్చడంతో నా కెరీర్‌లో రిస్క్ తీసుకొని అయినా దీంట్లో నటించాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పారు.

ప్రముఖ కుస్తీ క్రీడాకారుడు మహావీర్ ఫొగట్ అతడి కుమార్తెల జీవితం ఆధారంగా 'దంగల్' తెరకెక్కింది. దేశవ్యాప్తంగా వసూళ్ల సునామీ సృష్టించిన ఈ సినిమా చైనాలోనూ మంచి కలెక్షన్లు సాధించి రికార్డులు నెలకొల్పింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com